RNI APTEL/2006/17980 Postal Regd.No. VSP-142/07-09

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 3 | సంచిక : 21 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 జూలై 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




*(గతసంచికతరువాయి.....)*

ఇక భాషలను గూర్చి బైబిలిచ్చు సాక్ష్యమేంటో కూడా చూద్దాం. పూర్వకాలంలోనే జనాంగాలన్నీ ఒకే చోట ఒకే భాషను కలిగున్నట్లు బైబిల్లో చూడగలం. వారంతా కూడి ఆకాశాన్నంటే గోపురముతోబాటు తామంతా నివసించడానికి అవసరమయ్యే పట్టణాన్ని కట్ట సంకల్పించారని దేవుని వాక్యం తెలుపుతుంది. అలా కట్టి పేరు సంపాదించుకొందమని వారు భావించినట్టును అక్కడే చదువగలం. అది దేవుని ఉద్దేశానికి భిన్నమైనది. దేవుని ఆశీర్వాదమేంటి? వారు ఫలించి విస్తరించాలని, భూమిని నిండించి దాని లోపరచుకోవాలని. తద్విరుద్ధంగా నాటి జనాంగం చేయుటనుబట్టి దేవుడు వారి భాషలను మార్చి వారిని భూమి యందంతటను చెదరగొట్టినట్లు చదవగలం. ఈ చర్యను బట్టి కొందరు దేవునిని తప్పుగా అర్థం చేసుకొన్నారని తెలుస్తుంది. దేవుని చర్యలెప్పుడు సహేతుకమైనవే. ఎందుకంటే వారలా కట్టుకుంటూ పైపైకి పోరతుంటే ఏదో ఒకనాడు ఆ గోపురమే వారిపై పడిపోతుంది. తద్వారా దేవుని పిల్లలైన వారిలో ఎందరో చనిపోతారు. ఫలించి విస్తరించాలన దేవుని కోరిక తీర్చక వారు చనిపోవుట దేవుడు ఎలా ఇష్టపడతారు? ఆలోచించాలి. అంతెందుకు, మన బిడ్డలు ఎదిగి హాయిగా జీవిస్తూ ఫలిస్తూండాలని కోరుకోమా? ఖచ్చితంగా కోరుతాం. మనం కూడా దేవుని బిడ్డలమేగా! అందుకే భవిష్యత్తు ఎరిగిన దేవుడు దేశాలను, భాషలను ఏర్పాటుచేసి తన బిడ్డలు భూమియందు సుఖసంతోషాలతో జీవించాలని ఆశించారు. మనకోసం భూమిపైనా, లోపలా ఏర్పాటు చేసిన వాటిని అనుభవిస్తూ వాటిని మనకోసం ముందుగానే సిద్ధపరచిన దేవునిప్రేమ ఎట్టిదో తెలుసుకోవాలని ఆశించుట దేవునికి తగును. ఇట్టి ఘనమైన ఏర్పాట్లను బట్టి దేవునిగూర్చి మనందరం ఆలోచిస్తూ ఆయన్ను మాత్రమే మహిమపర్చాలని ఎరగాలి. తద్వారా మన జీవితం ముగియగానే మనల్ని మరలా ఆయనే తన చెంతకు చేర్చుకొనునని చెప్పే బైబిలు ప్రకటన వినుట శ్రేయస్కరం. జనాంగములను చేసిన దేవుడే జనాంగములకు అధిపతియై యుండుట మంచిది. మనల్ని పాలించేది దేవుడైయుండాలి. ఆయనచే ఏర్పరచబడిన పాలకుల పాలనలో మనం సంతోషిస్తూ దేవుని స్తుతించాలి. అట్టి జనులున్న దేశం ఆశీర్వాదానికి నోచుకుంటుందనుటలో సందేహం కూడదు. లోకంలో పాలకులు, అధిపతులు ఎందరైనా ఉండొచ్చు గాక! అయితే దేవుడే జనాధిపతియని ఎరుగుతూ అనేకులకు తెలియజరచువారే ఆధ్యాత్మిక నాయకులు. వారి మాటలు విని ఆచరించుట జనములకు ఆశీర్వాదకారణ మవుతుంది. మీపైని నాయకులుగా నున్న వారు లెక్క అప్పగింప వలసినవారని బైబిలు భరోసా ఇస్తుంది. అందునుబట్టి నాయకులను లెక్క అడిగేది దేవుడు. దేవునిని ఎవరూ మోసగించ లేరు, ఏమార్చలేరు. అందువల్లే అనేకమంది నాయకులు తర్వాత రోజుల్లో గుర్తింపులేకుండా పోతున్నారు. కొందరేమో అనుకోని విధంగా గొప్ప నాయకులుగా తీర్చబడుతున్నారు. లోకంలో అందరిచే గౌరవించబడుతున్నారు. పాలించే నాయకులందరూ తమపై ఉండి నడిపించే జనాధిపతియైన దేవుడున్నాడని గుర్తుంచుకోవాలి. అలాంటి వారే కలకాలం సుఖసంతోషానందాలతో ఉంటూ దేవుని జనాంగమును పాలించగలరు. అట్టివారికి అన్ని విధాలా దేవుడే సంరక్షకుడు. మనకు అట్టినాయకులే అనుగ్రహించబడాలని. అనుగ్రహించబడినవారు అట్టివారిగా మార్పుచెంది సక్రమపాలన అందించాలని ఆశిద్దాం. అందుకు మనవంతుగా దేవునిని ప్రార్థిద్దాం.

★ *యెహోవా ఆకాశమందు తన సింహాసనమును స్థిరపరచియున్నాడు. ఆయన అన్నిటిమీద రాజ్యపాలన చేయుచున్నాడు*

**North** **East** **West** **South**

# వరుణయాగం

**నిష్ప్రయోజనం : స్వరూపానందేంద్రస్వామి**

**ప్రజల దృష్టి మళ్లించేందుకే : లోక్‌సత్తా**

ప్రభుత్వ సూచన మేరకు టిటిడి నిర్వహించిన వరుణయాగం నిష్ప్రయోజనమని విశాఖ శారదాపీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర అన్నారు. దేవాదాయశాఖ చేసిన ఈ ప్రయత్నం వృథాయేనన్నారు. ఫలితం ఇవ్వని యాగంగా దీన్ని ఆయన అభివర్ణించారు. ఇక లోక్ సత్తా పార్టీ అయితే ఇది కేవలం ప్రజలను నమ్మించేందుకేనని అభిప్రాయపడింది. ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని మండిపడింది. పార్టీ అధికార ప్రతినిధులైతే రాష్ట్రంలో తుగ్లక్‌పాలన నడుస్తోందంటున్నారు. దీనిపై భిన్న స్వరాలు విన్పడుతున్నాయి.

*ఇందుకు సంబంధించిన బైబిల్ వివరణ లేఖనాల ప్రకారం మునుపటి క్రైస్తవనాడులో ఇవ్వబడింది.*

## ఓ చోట.... ఓ నాయకుడేమో అధికారిని కొడతాడు-సారీ చెప్తారు
## మరో చోట.... ఓ అధికారేమో నాయకుడ్ని కొడతాడు - సారీ చెప్తారు


ఇలాంటి పోకడలు ఎటువంటి సంకేతాలను ప్రజల్లోకి పంపుతాయి? ఇటువంటి వెంతమాత్రము హర్షించదగినవి కావని వారికీ తెలుసు! మరెందుకిలా అంటే... జవాబు శూన్యం. ఒకరికొకరు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలకు సక్రమ పాలన అంధించాలి. తద్వారా ప్రజలకు ఉపయోగపడాలి. ఇది అందరికీ తెలుసు. ఆయా సమయాల్లోవారు తమ భావోద్వేగాలను కంట్రోలు చేసుకోవాలి. లేకపోతే జరిగే సమ్మెలు, అనర్థాలవల్ల ప్రజాజీవనం అస్తవ్యస్థమవుతుంది. ఇకపైనైనా పాలకులు ఇలాంటి పరిణామాలు జరక్కుండా చూసేందుకు ఉపక్రమించాలనే ప్రజల కోరిక. నాయకులూ... అధికార్లూ.... కాస్త ఆలోచించరూ ప్లీజ్!

పరస్పర క్షేమాభివృద్ధి కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము -బైబిల్

క్రైస్తవనాడు
4వ సంవత్సర ప్రత్యేక సంచిక
రాబోతుంది. ప్రార్థించండి,
పాలిభాగస్థులై సహకరించండి.

....యథార్థతనుబట్టి ప్రజలకు న్యాయము తీర్చును. నలిగిన వారికి తాను మహా దుర్గమగును; ఆపత్కాలములలో వారికి మహా దుర్గమగును. - బైబిల్

ప్రభువునందు ప్రియులు, రాష్ట్ర 'జనాధిపతి'యైన
మన ప్రియతమ ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గార్కి
జన్మదిన శుభాకాంక్షలు



యెహోవా, నిన్ను ఆశ్రయించువారిని నీవు విడిచిపెట్టువాడవు కావు కావున నీ నామమెరిగినవారు నిన్ను నమ్ముకొందురు. - బైబిల్

- క్రైస్తవనాడు స్టాఫ్ & కాపర్లైన మిత్రులు

రాష్ట్రమంతటానున్న కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఇటువంటి జన్మదినాలు ఎన్నో రావాలని, అవన్నీ ఘనంగా జరుపుకోవాలని కోరుకున్నారు. ఆయన మాత్రం పుట్టిన రోజునాడు కుటుంబంతో గోవాలో ఉన్నారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

**N**orth **E**ast **W**est **S**outh

## ఉక్కు ఉత్పత్తిలో తొలి 10 దేశాలు

2008 వరల్డ్‌స్టీల్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రపంచంలో ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగానున్న దేశాలు పది.

| *దేశం పేరు* | *ఉత్పత్తి చేసిన ఉక్కు (మిలియన్‌టన్నుల్లో వరుసగా....)* |
|---|---|
| చైనా | 500.5 |
| జపాన్ | 198.0 |
| అమెరికా | 91.4 |
| రష్యా | 68.5 |
| ఇండియా | 55.2 |
| దక్షిణ కొరియా | 53.6 |
| జర్మనీ | 45.8 |
| యూక్రెయిన్ | 37.1 |
| బ్రెజిల్ | 33.7 |
| ఇటలీ | 30.6 |

## *గోళ్లను మెరిపించండి*

రోజూ రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు తప్పనిసరిగా నెయిల్ మాయిశ్చరైజర్ లేదా మరేదైనా క్రీం రాసుకోండి. ఇది గోళ్లను వాటి చుట్టూ ఉండే చర్మాన్ని మృదువుగా మారుస్తుంది.

## నర్సింగ్ కాలేజీలు....

## భావి సేవాతత్పరులకు భద్రతనిచ్చుట మన బాధ్యత కాదా?!

### ★ అవమానకరముగా నడుచువాని మీద రాజు కోపించును

ఈ మధ్య స్పృహ నర్సింగ్ కాలేజీ పై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. తెదెపా ఎమ్మెల్యే టి.వి. రామారావు ఆధ్వర్యంలో నున్న కాలేజీ కాబట్టి విషయం వేగంగా రచ్చకెక్కింది. ఇది కాంగ్రెస్ వాదుల కుట్రని ఆయన కుటుంబ సభ్యులతో బాటు నిరాహార దీక్షకు పూనుకొన్నారు. దాన్ని పోలీసులు ఆయన ఆరోగ్య కారణం చూపి విరమింపజేసారని మీడియాలో చూసే ఉంటారు. దీనిపై ఎలక్ట్రానిక్ మీడియాలో చర్చలే జరిగాయి. ఏదైతేనేం మొత్తానికి నిజం నిగ్గుతేల్చాల్సిందేనని ప్రజలు, విద్యార్థుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు. దీని పర్యవసానం రాష్ట్రంలో గల అన్ని నర్సింగ్ కాలేజీలపై పడుతుందనుట నిర్వివాదాంశం. అందునా అత్యధిక శాతం క్రైస్తవ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్నవే. ఈ కాలేజీల్లో ఇతర రాష్ట్రాలనుండి వచ్చి చదువుతున్న వారే ఎక్కువ. కేరళ రాష్ట్ర విద్యార్థినులే అత్యధిక శాతం ఉన్నారనుట అతిశయోక్తి కాదు. ఏ రాష్ట్రం వారైనా మన రాష్ట్రంలో చదువుకోవాలంటే భద్రత మనమివ్వగలగాలి. మన రాష్ట్రమైనా ఇతర రాష్ట్రాలవారైనా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే హక్కు ఎవరికీ లేదు. ఎక్కడో ఆస్ట్రేలియాలో వర్ణ వివక్ష దాడులకే మనం ఎంతగానో స్పందిస్తున్నాం. సొంతదేశంలోనే ఇలా జరుగుటెంతవరకు న్యాయం అని ప్రశ్నిస్తున్నవారెందరో! క్రైస్తవనాయకుల్లో మిషనరీల్లో అధికశాతం వారు నర్సింగ్ కాలేజీలను నడుపుతున్నారు. ఇలాంటి అల్లర్ల ప్రభావం వాటిపైనా పడకమానదు. టి.వి. రామారావు నర్సింగ్ కాలేజీ విషయం బయటకొచ్చింది. కాబట్టి ఇంత రభస. బయటకు రాకుండా ఉన్నవి కూడా ఉండొచ్చన్న అభిప్రాయం అనేకమంది వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం ఇకపైనైనా ఇటువంటి కాలేజీలన్నిటిపై గట్టి నిఘా వేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతిదినం ఓ అధికారి అందుబాటులోనున్న కాలేజీలను దర్శించాలంటున్నారు. ఆ విధంగా చేస్తే విద్యార్థినులకు కొంత భరోసా ప్రభుత్వం ఇవ్వగలిగినట్లేనని భావిస్తున్నారు. తద్వారా జరిగే అనేక అవకతవకలను అరికట్టొచ్చని అభిప్రాయం కూడా వెలిబుచ్చుతున్నారు.చూడాలి మరి! ప్రభుత్వ నిర్ణయమెలాగుంటుందో.

సేవాభావం పరిపూర్ణంగా అలవర్చుకొని అనేకమందిని తమ సేవాపరిచర్యలతో ఆదరించుట నేర్పాల్సిన నర్సింగ్ కాలేజీల్లోనే ఇలా జరిగితే వారు నేర్చుకొనేది ఏంటి? బయటకెళ్లిన తర్వాత వారు చేసే సేవలెలాఉంటాయి? అని ప్రశ్నించువారే అధికంగా ఉన్నారు. ప్రభుత్వ నిఘాతో ఇకపైనైనా అయా కాలేజీల నిర్వాహణలో మార్పురావాలని ఆశిద్దాం. నర్సింగ్ విద్యార్థులందరూ సేవా దృక్పథంతో సమాజంతో ప్రవేశించాలని కోరుకుందాం. సమాజానికి వారి సేవలెంతో అవసరం. ప్రతి వారిలో మదర్ థెరిస్సాని చూడాలని చూడాలని ఆశిద్దాం. అది మనకు, తద్వారా మన దేశానికెంతో ఖ్యాతి తెస్తుంది. ఈ విషయంలో మన దేశ నర్సింగ్ విద్యార్థులకు విదేశాల్లో ఇప్పటికే మంచి పేరే ఉందని వింటున్నాం. దాన్ని మరింత పెంపొందించేందుకు మన వంతు ప్రయత్నం మనం చేద్దాం. అందుకై దేవుని ప్రార్థిద్దాం! దైవాశీర్వాదాలకు వారితో బాటు మనమూ పాత్రులౌదాం!!

**లోకోక్తులు**

* ❊ డబ్బును వృధాచేస్తే డబ్బు మాత్రమే పోతుంది. కాలాన్ని వృధా చేస్తే మాత్రం నీ జీవితంలో ఒక భాగమే పోతుంది.
* ❊ రాజ్యం వెలుపల నివసించేవారు జంతువులన్నా లేదా భగవంతుడన్నా అయ్యుండాలి - అరిస్టాటిల్.

## కావలెను

ప్రతిజిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!?
అయితే మాకు వెంటనే తెలియజేయండి

**చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.**

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.
లోకోక్తులు,టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.
★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

# దేవునిలో ఎదగాలంటే?!

## ప్రశ్నించుటకు, జవాబుతెల్సుకొనుట నామోషిగా భావిస్తున్నారా?........

### *అయితే మీరు దేవుని(వాక్యం)లో ఎదగలేరు!*

దేవునిలో ఎదగాలంటే?! ప్రశ్నించుట జవాబురాబట్టుట తప్పనిసరి. అలా అందరూ చేయలేరు! వాక్యాసక్తులకు మాత్రమే అది సాధ్యం. క్రైస్తవుల్లో ఎందరో వాక్యం విలువ తెలియక నేర్చుకోరు. వారి పిల్లలకూ నేర్పరు ఇది దేవునిలో భ్రష్టత్వం! ఈ కోవలో మీరున్నారేమోనని పరిశీలించుకొండి. ఉంటే తక్షణమే మారండి. దైవాశీర్వాదాలకు నోచుకోండి. కార్లు, మేడలు తదితర హోదాలకై నిరంతరం దేవుని అడుగుతూ అవి పొందుటే ఆశీర్వాదమనుకుంటే అది మీ అమాయకత్వం, అజ్ఞానం. ఎందుకంటే దేవున్నెరిగిన అనగా బైబిలును కలిగిన మీకంటే క్రైస్తవేతరులెందరో అట్టి వాటిని ఎక్కువే కలిగున్నట్లు లోకంలో కన్పడతారు. అందువల్ల వారికంటే మీకున్నదేం ఎక్కువ? ఆలోచించండి. దైవాశీర్వాదమంటే కుటుంబాలేనన్న లేఖన పరమార్థం అర్థం చేసుకోండి. మన ఇంట్లో "<u>భార్యబిడ్డలు కోడళ్లతో కలిసి</u>" దేవుని ప్రార్థించి పనులు చేసుకొంటూ జీవించుట ఆశీర్వాదం. బిడ్డలు... వారి బిడ్డలతో కూడా ఒకే భోజనపు బల్లపై దేవునికి కృతజ్ఞతాస్తుతులర్పిస్తూ భుజించుట ఆశీర్వాదం. అలా మన కుటుంబాలు ఉండాలంటే మనతోబాటు బిడ్డలకు దేవుని జ్ఞానాన్ని నేర్పాలి. దేవుని చిత్తం సంపూర్ణంగా బైబిల్లో చూడగలం. ఆ చిత్తాన్ని తెల్సుకొంటుంటే.... దేవుని కుమారుడును, మన రక్షకుడునైన యేసుక్రీస్తు వారు లోకంకోసం చేసిన కార్యాలు మనల్ని సంభ్రమాశ్చార్యాల్లో ముంచెత్తుతాయి. అవి మన హృదయాల్లో నింపుకుంటుంటే చాలు. వాటిని ఎరుగని వారికి తెలియజేసేట్లు అవే మనల్ని పురిగొల్పుతాయి. మిమ్మల్ని పురిగొల్పుట లేదంటే కారణం.... మీలో వాక్యమైన దేవుడు అనగా యేసుక్రీస్తు లేనట్లేసుమా! మీకు క్రీస్తుకావాలో లేక ఆస్తులు అంతస్తులేకావాలో నిర్ణయించుకోండి. కుటుంబాల్ని ఇచ్చిన దేవునికి వారిని సమర్థంగా పోషించుటకు అవసరమయ్యే వాటిని ఇచ్చుట తెలియదా? ఆలోచించండి. దేవునిలో అనగా వాక్యంలో బలపడండి. ఒకని నుండే సర్వలోకులను సృజించిన దేవునినే మనం నిత్యం లేఖనాల ద్వారా తెల్సుకుంటున్నామని గ్రహించండి. జనాంగం విస్తరిస్తున్నకొలదీ వారందరికి అవసరమయ్యేవాటిని సమకూర్చుట దేవునికి తెల్సు. అలా సమకూర్చబడిన వాటినే గొప్పగా భ్రమించుట నేరం! దేవుని దృష్టిలో హేయం. కాబట్టి వాక్యాన్ని ఎరగండి. తద్వారా తండ్రియైన దేవునిని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తువారిని సంపూర్ణంగా తెల్సుకోగలరు. చివరగా.... దేవుడు ఇచ్చే ఆస్తులు, వస్తు వాహనాదులకంటే దేవుడ్నే పొందుట శ్రేష్టం. పొందిన దేవుడ్ని అనేకులకు పంచండి. అపుడే లోకంలో మనకు ఆస్తులు అంతస్తులు లేకున్నను దేవుడిచ్చు మహిమను పొందగలం. ఆ మహిమే మనల్ని అనేకులకు తెలియబరుస్తుంది. "లోకంలో" చిన్న వారమైననూ "<u>దేవునిలో</u>" ఘనులై పేరు ప్రఖ్యాతులతో మహిమ పర్చబడతాం. అట్టి మహిమ వాక్యమందు ఆసక్తి గలవారికి మాత్రమే సుమా! మనలో నిండిన వాక్యం వెదజల్లబడి అనేకులలో ఫలించేందుకు మాత్రం ప్రార్థించుట చాలా అవసరం.

రండి! వినండి!! రక్షణ పొందండి!!!

*ప్రభువు చిత్తమైతే*

# బైబిలు బోధనా సభలు

తేదీలు : 2009 సెప్టెంబర్ 8,9,10 (మంగళ, బుధ, గురువారాలు)
సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సభ ప్రారంభం.
స్థలము : బేతేల్ అసెంబ్లీ ఎదురు గ్రౌండ్స్ , మొదటి బస్టాప్, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం-41

<u>ప్రసంగికులు</u>
రెవ. **జోహనన్ చెల్లి** గారు
(బాప్టిస్టు సంఘాల డైరెక్టర్, బెంగుళూరు)
బ్రదర్ **గండి సామ్యూల్ జాన్** గారు
(డైరెక్టర్, బేతేల్ అసెంబ్లీ, విశాఖపట్నం)

టి.వి. గాయకులు డా. ఎజ్రా శాస్త్రి గారు మరియు వారి బృందంచే ఆధ్యాత్మిక గీతములు వినిపించబడును

అందరూ ఆహ్వానితులే

## కుటుంబ సదస్సు

సెప్టెంబర్, 2009 8,9,10 తేదీలలో
ప్రతి రోజు ఉ॥ 9గం॥ల నుండి
సా॥ 4 గం॥ల వరకు

ఆహ్వానించువారు :
మధురవాడ క్రిస్టియన్ ప్రేయర్ ఫెలోషిప్, డాక్‌యార్డ్ ప్రేయర్ ఫెలోషిప్ మరియు విశాఖ బేతేల్ అసెంబ్లీ మినిస్ట్రీస్

*నిర్వాహకులు :* పాస్టర్ గండి అబ్రహాం జాన్
వివరాలకు : 9948641703, 9396863752, 0891-2781179

## *ఇది నిజం!*

*పిల్లలంటే క్షణం కుదురుగా నిలబడరు. ఎప్పుడూ ఆడుతూ పరుగులు పెడుతూ అలసిపోతుంటారన్నది మన భ్రమేనని తేల్చి చెప్తున్నారు నిపుణులు. వారి మాటల్లో గల వాస్తవాలు మీ కోసం.....*

- ❒ ప్రతి ముగ్గురిలో ఒకరికి అసలు శారీరక వ్యాయామం ఉండడంలేదు!
- ❒ బాలికల్లో మూడింట రెండొంతులు ఎంత తక్కువ వ్యాయామం చేస్తున్నారంటే... అసలది వ్యాయామం కిందికే రాదు!
- ❒ పది, పన్నెండేళ్ల వయసు పిల్లల్లో పన్నెండు శాతం స్థూలకాయుల కోవలోకి వస్తారు.
- ❒ ఆరేళ్ల వయసులో స్థూలకాయులుగా ఉన్న పిల్లల సంఖ్య గత పదేళ్లలో రెట్టింపు అయింది. అదే పదిహేనేళ్ల వయసు పిల్లల్లో స్థూలకాయుల సంఖ్య మూడు రెట్లయిందట!

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 21 1-15 జూలై , 2009

☆ ☆ ☆

# బోధకు మొదలు

**★ బెత్తెము వాడని వాడు తన కుమారునికి విరోధి.**

**కుమారుని ప్రేమించువాడు 'బాల్యమందే' వాని శిక్షించును.**

సాధారణంగా బోధన స్కూలు జీవితంలో ప్రారంభమని తలుస్తారెందరో! ఆలోచిస్తే అది తప్పని గ్రహించగలం. బిడ్డలకు బోధన తలిదండ్రుల జీవన విధానమే. బిడ్డలకదే మొదటి బోధన. కాబట్టి తలిదండ్రుల తమ బిడ్డలు పసితనం నుండి బాల్యానికి చేరే వయస్సొచ్చేటప్పటికే తమ ప్రవర్తనలో బహు జాగ్రత్త కలిగుండాలి. మనమేమి చేయుట చూస్తారో మన బిడ్డలదే చేస్తారన్న భయం మొదట తలిదండ్రులే కలిగి జీవించాలి. బోధకు మొదలు బడి కాదని తమ ప్రవర్తనలే బిడ్డలకు మొదటి బోధనలని గ్రహించాలి. తమకున్నదాంట్లో సంతృప్తి చెందుట, పరులయెడల ప్రేమకల్గి ఉండుట, అవకాశమున్నంతవరకు సాటివారికి సహాయపడుట వంటి మంచి లక్షణాలెన్నో పెద్దలు చెబుతూనే ఉంటారు. వాటికి చెవియొగ్గి వాటిని తమ జీవితాల్లో అలవర్చుకొన్న ప్రతి తల్లిదండ్రుల బిడ్డలు లోకంలో ఘనులై కీర్తించబడుదురనుట అతిశయోక్తికాదు. బ్రతుకుపై ఆశ కల్గి దేవుడిచ్చిన జన్మకు ప్రతివారు సార్ధకత చేకూర్చగలగాలి. గెలుపోటములు సర్వసామాన్యమని గ్రహిస్తూ జీవనం సాగించాలి. ప్రతి ఓటమి గెలుపుకు పునాదని భావించాలి. ఆ పునాదిపై మన ఇల్లు అందంగా నిర్మించుకోవాలి. అందుకు ఎంతో కృషి, పట్టుదల కావాలి. ముందుకెళ్తున్న వారిని వెనక్కిలాగే వారెందరో! మనం మన బిడ్డలకు చిన్ననాటి నుండే ఆ సంగతి నేర్పాలి. వారు కూడా ముందుకెళ్లేట్లే చేయాలి. మన అనుభవాలు వారిపై రుద్దేట్లు కాకుండా హృదయంలో హత్తుకునేట్లు వివరించే తలిదండ్రుల బిడ్డలు అసామాన్యులుగా తీర్చిదిద్ద బడతారన్నది నిర్వివాదాంశం. అట్టి బోధనలు చిన్ననాటినుండి విని అలవర్చుకొన్న బిడ్డలు స్కూలు జీవితంలో ఉపాధ్యాయులచే బోధించబడు లోతైన విషయాల్ని సులువుగా అవగాహన చేసుకోగలరు. తమ వెలుగును దశదిశలా ప్రకాశించేట్లు చేయగలరు. తమ సాటివారిని మంచివైపు నడపడలరు. అట్టి బిడ్డలే దేశసౌభాగ్యానికి కారకులవగలరు. ఇట్టి ధన్యత మనందరకును కలగాలని ఆశిస్తూ మరెందర్నో అట్టి ధన్యతను పొందేందుకు పురిగొల్పుతూ ముందుకు సాగుదాం.

**★ అదుపులేని బాలుడు తన తల్లికి అవమానము తెచ్చును**

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**



*లోకోక్తులు* : ⁂ కృతజ్ఞత అనేది హృదయం నుంచి జనిస్తుంది. గతంలోని దయాగుణాన్ని గణించడానికి దానికి కొంత సమయం పడుతుంది.
⁂ హృదయ సౌందర్యంలేని శరీర సౌందర్యం వ్యర్థం -స్వామివివేకానంద
⁂ భక్తి ఒక్కటే ఎక్కువ దూరం తీసుకెళ్లలేదు. ఆర్తుల సేవ దానికి తోడైతేనే ముందుకు పురోగమించగలదు.
⁂ కాలం వృధాచేయక ఎప్పుడూ ఏదో ఉపయోగపడే పనే చేయాలి.
⁂ నీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలంటే ఒకటే మార్గం; ఇష్టంలేనివి తినాలి, ఇష్టంలేనివి త్రాగాలి. ఏది వద్దనుకున్నామో అదే చెయ్యాలి.-మార్క్‌ట్వైన్

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 50

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**


**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

## అంగారకుని అంతుచిక్కెనా?!

అంగారకునిపై మానవుని ఆసక్తి ఈనాటిది కాదు. కొన్ని వేల ఏళ్ల క్రితం నుంచి మానవుడు ఈ గ్రహాన్ని పరిశీలిస్తున్నారు. అచ్చం భూమిపై ఉన్నట్లుగానే సముద్రాలు, నదులు ఉన్నాయన్న భావన ఎప్పటినుంచో ఉంది. జలం ఉంటే జీవం ఉన్నట్టే అని ఆ కోణంలో పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. ఆ గ్రహంలో కూడా జీవులు ఉన్నాయనే ఎంతో మంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ వివరాలను గ్రంథస్థం చేసిన మొదటి వారిలో అరిస్టాటిల్ ఒకరు. అప్పట్లో కంటితో చూసి అనేక ఊహలు అల్లుకుంటు వచ్చారుకానీ టెలిస్కోపు తయారయ్యాక మరింత స్పష్టంగా పరిశోధించటానికి ఆస్కారం లభించింది. 1609లో గెలీలియో తొలిసారిగా టెలిస్కోపు ద్వారా అంగారకున్ని చూశారు. అలా అంతరిక్ష పరిశోధనల్లో అంగారకుడు ఒక ముఖ్యమైన భాగం అయ్యింది. అయితే, ఆ గ్రహంపై జీవం ఉందా? ఒకప్పుడు ఉండేదా? అన్నది మాత్రం ఇప్పటికీ వీడని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలిస్తే జీవపరిణామం ఎలా జరిగిందన్న దానిపై అనేక వివరాలు లభిస్తాయట! అంతేగాక, ఆ గ్రహాన్ని శోధించటం ద్వారా సౌరకుటుంబంలో గ్రహాలు ఎలా ఏర్పడ్డాయి? వంటి ప్రాథమిక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు దొరుకుతాయట! భవిష్యత్తులో గ్రహాంతర యానం ఏమేరకు సాధ్యమవు తుందో కూడా ఈ ప్రయోగాల ద్వారా తెలుస్తుంది? ఈ విస్తృత ప్రయోజనాల నేపథ్యంలోనే శాస్త్రవేత్తలు నిరంతరం కృషి చేస్తున్నారు. దాంట్లో భాగంగానే తాజాగా కొందరు పరిశోధకులు ఆ గ్రహం గురించి కొత్త విషయాలను వెల్లడించారు.

### కొన్ని కోట్ల ఏళ్లనాటి ఉప్పు

అంగారకునిపై ఉప్పు నిక్షేపాలు విస్తారంగా ఉన్నాయని ఈ మధ్యే హవాయ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు



ప్రకటించారు. ఒకప్పుడు అక్కడ జీవం ఉనికిలో ఉండేదనటానికి ఇదే నిదర్శనమని వారంటున్నారు. ప్రస్తుతం అంగారకుని చుట్టూ పరిభ్రమిస్తున్న ఉపగ్రహం మార్స్ ఒడిస్సీ అందించిన ఫోటోలను పరిశోధించి వారు ఈ విషయాన్ని గుర్తించారు. అంగారకుని దక్షిణార్థగోళంలో ఉన్న ఈ నిక్షేపాలు ఒక చదరపు కిలోమీటరు నుంచి 25 చదరపు కిలోమీటర్ల మేరకు వ్యాపించి ఉన్నాయని, దాదాపు 200 వరకూ వేర్వేరుగా ఉన్నాయని ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన మిక్కీ ఒస్టర్లూ పేర్కొన్నారు. ఉపరితలం కింద ఉన్న నీరు మెల్లగా పైకి చేరి ఆవిరైపోయిన తర్వాత నీటిలో ఉన్న ఖనిజాలు పేరుకొనిపోయి ఉప్పు నిక్షేపాలు ఏర్పడి ఉంటాయని ఆయన అంటున్నారు. ఇవి 390-350 కోట్ల ఏళ్ల క్రితం రూపొందాయని అంచనా.

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) అంగారకునిపై భారీస్థాయిలో మంచుపేరుకొని ఉందని ప్రకటించింది. ఆగ్రహం చుట్టూ తిరుగుతున్న ఎంఆర్ఓ ఉపగ్రహం పంపించిన ఛాయాచిత్రాలను ...శ్లేషించటం ద్వారా ఈ ...షయం తెలిసింది. ...రుణగ్రహం ఉత్తరార్థ ...ళంలో, ధ్రువ ...ంతానికి చాలా ...రంలో కొన్ని వందల ...టర్ల మందంతో ...ంచు ఉందని ...రంటున్నారు. ఇది 180 ...ట్ల ఏళ్ల క్రితం ఏర్పడి ...ంటుందని అభిప్రాయ ...డుతున్నారు. భవిష్యత్ లో అక్కడికి వ్యోమగాములను లేక రోబోలను పంపడం ద్వారా ఈ మంచును పరిశోధించే అవకాశం లభిస్తుందని నాసా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

**అంగారకుని గూర్చి ఇంకా ఆశ్చర్యమైన సంగతులను వచ్చేసంచికలో చదవండి. దేవుని సృష్టిలో మనం ఒక అద్భుతమైతే ఈ సృష్టి మరో అద్భుతం. దేవుని సృష్టిలో ఒక్కొక్కటి తెలుసుకుంటూ ముందుకు సాగుదాం.**

**★ ఇవి (విశ్వంలోనున్న నక్షత్రగ్రహ సముదాయాలు) ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్ధముపాటిదే కదా.**

# వంటసోడా ఉందా?

⁂ ఆకుకూరలు, కూరగాయలను కడిగేటప్పుడు నీళ్లలో చిటికెడు వంటసోడా చేరిస్తే వండిన తర్వాత ఆకుకూరలు రంగు మారకుండా ఉంటాయి. అంతేకాదు కుళాయి నుంచి పట్టిన నీళ్లలో గల సూక్ష్మక్రిములు తొలగిపోతాయి.

⁂ టమాటాతో చేసిన వంటకాల్లో ఆమ్ల శాతం ఎక్కువగా ఉంటుంది. ఎసిడిటి సమస్య ఉన్నవారు టమాటా వంటకాలలో చిటికెడు వంటసోడా చేరిస్తే ఎలాంటి సమస్యా ఉండదు.

⁂ ఎక్కువ మొత్తంలో వెల్లుల్లి పొట్టు తీసినప్పుడు చాలా సమయం వరకు చేతులు అదే వాసన వస్తాయి. అప్పుడు వంటసోడాతో చేతులు శుభ్రపర్చుకుంటే వాసన పోతుంది.

⁂ పసిపిల్లలపాల సీసాల మూతలు, వేరుచేసి వేడి నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. ఈ నీటిలో కొంచెం వంటసోడా చేరిస్తే వాటిపై పేరుకున్న మురికంతా ఇట్టే తొలగిపోతుంది.

⁂ ప్లాస్టిక్, చెక్కతో చేసిన కత్తిపీటలను మామూలు నీటితో శుభ్రపరుస్తున్నారా! ఇక పై ఇలా చేయండి వేడి నీటిలో వంటసోడా... ఉప్పు కలిపి శుభ్రపరిస్తే సూక్ష్మక్రిముల సమస్య ఉండదు.

⁂ వంటసోడా, బొరాక్స్ పొడిని రెండు టేబుల్ స్పూన్ల చొప్పున తీసుకొని మిశ్రమంలా చేసుకోవాలి. దీనిని వంట పాత్రలు శుభ్రపరచడానికి ఉపయోగించవచ్చు.

⁂ టీ కప్పులు, సాసర్‌లపై మరకల తొలగింపునకు వంటసోడా చక్కగా ఉపయోగపడుతుంది. వంటసోడాకు నీరు కలిపి ముద్దలా చేసుకోవాలి. దీనిలో మెత్తని వస్త్రాన్ని ముంచి కప్పులు, సాసర్‌లను రుద్దితే మరకలు మాయమైపోయి, మీ పింగాణీ సామగ్రి మిలమిలా మెరుస్తుంది.

⁂ వంట గది గట్టును శుభ్రం చేయడానికి ఉపయోగించే వస్త్రాలు త్వరగా మురికి పట్టి దుర్వాసన వేస్తాయి. వంటసోడా, సబ్బు పొడి కలిపిన వేడినీటిలో వీటిని రోజంతా నానబెట్టాలి. తర్వాత ఉతికేస్తే... అవి పూర్తిగా శుభ్రమవటమే కాదు... మంచి వాసన వస్తాయి.

**గమనిక :** మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

---

**★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.**

ప్రార్థించండి!
సహకరించండి!!
క్రైస్తవనాడు మరింత విస్తరించేందుకు పెట్టుబడికై చూస్తున్నాం. అవకాశం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
9490266640
9346960601

★ అన్యులు నాకు లోబడినట్లు నటించుదురు



క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

అడిగేవారు తక్కువగా ఉండడం చూసి, ఆ తక్కువగా ఉన్నవారు అడగటానికి భయపడడం చూసి ఆయన దిగులు పడుతున్నాడు. వాక్యం ఏమి చెప్తుందంటే (1 కొరింధీ 2:9). - "దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికీ కనపడలేదు. చెవికి వినపడలేదు మనుష్య హృదయమునకు గోచరము కాలేదు." దేవుడు ఈ ఆశ్చర్యకరమైన వాటిని మనకొరకు సిద్ధపరచినాడు. ఏమిటి? ఇంతకుముందు విననివి చూడనివి అడిగితే వచ్చివాలడానికి సిద్ధంగా ఉన్నాయి.

ఇది భవిష్యత్తులో రావడం కోసం కాదు. ఇప్పటికే ఈ రోజుకే ఎందుకంటే దేవుడు నిన్ను బహుగాదీవించాలని ఆశపడుతున్నాడు. 11దివ్ర 16:9 -"తన యెడల యధార్ధ హృదయముగలవారిని బలపరచుటకు యెహోవా కనుదృష్టి లోకమంతయు సంచారము చేయుచున్నది." (నీకది అనుగ్రహింపబడును.) వాక్యము చదివి ఆశ్చర్యపోయాను ఆయన 'ఇష్టపడును' దేవుడు చెప్పింది చేస్తాడు. కొన్ని సార్లు నమ్మనశక్యంగా ఉంటుంది. కాని అది దైవవాక్కు. దానిని నీవు నమ్ముతావా?

విశ్వాసి వ్యక్తిగత అవసరములు

కొన్ని సమయాల్లో మనము ఇలా అనుకుంటూ ఉంటాము. నేను ఆత్మల కొరకు ప్రార్ధన చేస్తాను. దేవుడు ఆ ప్రార్ధన వింటాడు. మరి నా వ్యక్తిగత అవసరాలు సంగతి ఏమిటి? నా కనీస అవసరాలైన తిండి, బట్ట ప్రయాణావసరతలు చదువు, ఆరోగ్యం, వివాహం, వగైరా... వగైరా? ఇవన్నీ దేవుడు పట్టించుకొంటాడా? దేవుడు ఈ విషయాలకు జవాబులిస్తాడా? మీతో సూటిగా చెప్తున్నాను. దేవుడు మన ప్రాణాత్మ శరీరావసరతలలో సమస్త పట్టించుకొనేవాడు. మిజ్కియా తన ఆయుష్షు కొరొకు ప్రార్ధన చేసి పొందుకొన్నాడు. హన్నా కుమారుని కొరకు ప్రార్ధించి పొందుకొన్నది. ఎజ్రా తన దారి ఖర్చుల నిమిత్తం దేవుని సన్నిధిలో ప్రార్ధించగా అవి అతనికి లభించెను. భోజనం గురించి అడగమని దేవుడు మనకు ప్రార్ధన నేర్పించెను. ఆయన పరిశీలించే దేవుడు. మన ఆశలు అవసరతలు ఆయన యొద్దకు తీసుకొని రావాలి. - సామెతలు 10:24 - "భక్తిహీనుడు దేవనికి భయపడునో అది వాని మీదకి వచ్చును. నీతిమంతులు ఆశించినది వానికి దొరుకును." -కొంతమంది దైనందిన విషయాలను ఎంతమాత్రము గమనించని మరీ 'ఆత్మీయ' వ్యక్తులు ఉంటారు. యేసయ్య అయితే ఆకలి గొన్నవారి కడుపు నింపినాడు. ఏడ్చేవారితో కలిసి ఏడ్చాడు.

మనిషి యొక్క ఎదుగుదలకు కొలమానంగా తన జీవితంలో దేవుని ఎంతవరకు రానివ్వనిస్తాడు అనే దానిని గూర్చి చెప్పుకోవచ్చు ఒకవేళ అతడు తన జీవింలో కొన్నొ కొన్ని కోణాలు నుండి ప్రార్ధన చేయడం లేదంటే అతడి క్రైస్తవ్యం లోతుగా లేదని చెప్పుకోవచ్చు. నిజమైన ఆత్మీయమైన వ్యక్తి దేవా! నాకు రాజ్యములను ఇమ్ము అని అడుగుతాడు. (కీర్తన 2:8) - "నన్ను అడుగుము జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతములవరకు సొత్తుగాను ఇచ్చెదను" - ఇతను ఇంకా అడుగుతాడు అయ్యా! రేపు ఉదయపు అల్పాహారానికి కావలసిన రొట్టెను నాకివ్వమని. ఇది సరియైన ఆత్మీయ స్థితి (కీర్తన 21:2) -"యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును" -(కీర్తన 37:4) -"యధార్ధముగా ప్రవర్తించువారికి ఆయన ఏ మేలును చేయక మానడు" - (కీర్తన 84:11) -"యెహోవా రాజు నీ బలమును బట్టి సంతోషించుచున్నాడు. నీ రక్షణను బట్టి అతడు ఎంతో హర్షించుచున్నాడు. అతని మనోభీష్టము నీవు సఫలము చేయుచున్నావు. అతని పెదవుల నుండి వచ్చిన ప్రార్ధన నీవు మానక అంగీకరించుచున్నావు. శ్రేయస్కరమైన ఆశీర్వాదములతో నీవు అతనిని ఎదుర్కొనుచున్నావు. అతని తలమీద అపరంజి కిరీటమును నీవు ఉంచియున్నావు.



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్
14-03-2009న ప్రభువునందు నిద్రించిరి

ఆయుష్షునిమ్మని అతడు నిన్ను వరమడుగగా నీవు దానిని అతనికను గ్రహించియున్నావు. సదాకాలము నిలుచు దీర్ఘాయువు నీవు దయచేసి యున్నావు. నీ రక్షణ వలన అతనికి గొప్ప మహిమ కలిగెను. గౌరవ ప్రభావములను నీవు అతనకి ధరింపజేసియున్నావు. నిత్యము ఆశీర్వాద కారకుడుగా ఉండునట్లు నీవతనిని నియమించియున్నావు." (కీర్తన 21:1-6).

(ఇంకావుంది)


ఆరాధన నాయకులు-నాయకుల ప్రత్యేక మూడు దినముల శక్తివంతమైన సదస్సు

**Bro. Kripal Mohan Muppena** Song of Hope Ministries ఆధ్వర్యంలో జరగనున్న

**Bridge Conference**

➤ Leadership Training
➤ Worship Leading
➤ Advanced Music Skills
➤ Workshops on All Music Instruments
➤ Song Writing, Film Making
➤ Sound Engneering

Reg. Fee 1000/- Last Day of Reg. Before 15 of July

Speakers
Bro.Kripal Mohan    Past. Damy Modi
Past. John Praveen    Bro. Jubal Mohan
Contact : Phone No. 9247318555, 9866472642

Date:
sept. 9th -11th 2009.

వాయిద్యాలలో మరింత ప్రావీణ్యత కొరకు స్కిల్స్ నేర్పబడును

Registration fee will include....
➤ Stay for 3 days at OM India Sec-bad
➤ Breakfast, Lunch And Dinner
➤ Workshops & Teaching Material

Venue : OM India, jeedimetla, secunderabad


లోకోక్తులు
* రాజ్యరక్షణకు, శాంతిభద్రతలను కాపాడుటకు రాజు పాటించే మార్గాలు ఎటువంటివైనా సమర్థనీయాలేనని అన్నది మాకియావెల్లి.
* మృత్యుదర్శనం కోసం మనిషి కనిపెట్టిన అనేకానేక మార్గాలలో ప్రేమ ఒకటి. అప్పుడు కాలం ఆగిపోతుంది. చూచాయగా స్వర్గం కనిపిస్తుంది. - అక్టాలియోపాజ్


క్రైస్తవనాడు చందాదారులకు...!

మీ అమ్మాయి, అబ్బాయిల వివాహ ప్రకటనలు,
పెళ్లి రోజు, పుట్టిన రోజుల శుభాకాంక్షలు,
ప్రభువునందు నిద్రించిన వారి జ్ఞాపకార్థ రోజు
తదితర ప్రకటనలన్నీ .....

ఉచితం!

చందాదారులు కానివారికి...!
ఒక ప్రకటన కేవలం 50/- మాత్రమే
(30 x 45 ఎమ్.ఎమ్.సైజ్‌లో.... )

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టొచ్చు! సెల్ : 9490266640, 9346960601, 9292006116.



యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15


★ పై నుండి నీ చెయ్యి చాచి నన్ను తప్పింపుము

## ★ నాకు కలిగిన బాధను తలంచుకొనుచుండెదను



## డియర్ ఎడిటర్...

**★ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము**

### పాస్టర్ ఎన్. నవీన్ కుమార్, మధుసూదననగర్, విశాఖ:

ప్రభువునందు ప్రియక్రైస్తవనాడు ఎడిటర్ కనకరాజు గార్కి వందనములు తెలియజేస్తూ వ్రాయునది. అన్నా, మీ పత్రిక వివరాలు చాలా బాగున్నవి. మా సంఘానికి మీ పత్రికను పరిచయం చేసాను. దయతో మాకు ఎడిషన్ పంపగలరు. మీకొరకు ప్రార్థిస్తున్నాము. మీరు మమ్మల్ని మరవక పత్రిక పంపగలరని ఆశిస్తున్నాను.

జవాబు: పాస్టర్ ఎన్. నవీన్ కుమార్‌కు, అన్నా అని వ్రాసి నన్నెంతో ఆనందింజేసావు. క్రీస్తులో మనమందరం సహోదరులమే. పత్రికలో వివరాలు మీకు నచ్చినందుకు వందనాలు. మీ సంఘం ప్రభువులో మరింత బలపడాలని కాంక్షిస్తున్నాను. లేఖనాలను చదివి గ్రహిస్తూ ఆచరిస్తే మన ఎదుగుదలకు లోటుండదు. కాబట్టి క్రైస్తవనాడులో వ్రాయబడుతున్న ప్రతీ ఆర్టికల్ సంపూర్ణంగా చదవాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మీకు క్రైస్తవనాడు పేపర్లు పంపుతూనే ఉన్నాం. అవి అందాయో లేదో కూడా మాకు తెలియట్లేదు. మరల మీరు మాకు ఉత్తరాలు వ్రాయట్లేదు. ఇలా మీరే కాదుగాని చాలామంది చేస్తున్నారు. అది సరియైన పద్ధతి కాదని గుర్తెరిగి మీకు క్రైస్తవనాడు అందిన తర్వాతైనా తెలపండి. లేదా మీరు మాకు ఉత్తరం వ్రాసిన తర్వాత ఒక నెలగడిచినా మీకు పేపరు అందకపోతే మరొక ఉత్తరం శ్రమ అనుకోకుండా వ్రాయండి. ఈ విషయం క్రైస్తవనాడుకు ఉత్తరాలు వ్రాస్తున్నవారందరూ గమనించాలి. ఈ మెయిల్ చేయండి. లేదా కనీసం ఫోనైనా చేయండి. అందువల్ల మనసంతోషం పరిపూర్ణమవుతుందని మేం భావిస్తాం. పాఠకులు వ్రాసిన ప్రతి ఉత్తరం ఎప్పటికప్పుడే చదివి ఆనందిస్తుంటాను.

• • • • • • • • • • • • • • • • • • • • • • • • • •

### వి. సూర్యప్రకాష్, నెల్లూరు :

క్రైస్తవనాడు ఎడిటర్ గార్కి క్రీస్తు నామంలో వందనములు. మీ క్రైస్తవనాడు పత్రిక ప్రకటనను నేషనల్ క్రిస్టయన్ బిజినెస్ డైరెక్టరీలో చూసాను. క్రైస్తవనాడుకు చందా దారునిగా చేరాలనుకుంటున్నాను. సంవత్సర చందా వివరాలు అందులో తెలియజేసారు. దయ ఉంచి క్రైస్తవనాడు పత్రిక సేంపిల్ కాపీ ఒకదానిని పంపండి. చందా ఏ రూపాన పంపాలో తెలపండి.

జవాబు : బ్రదర్ వి. సూర్యప్రకాష్ గార్కి, మీ ఉత్తరం అందినప్పటి నుండి మీ అడ్రసుకు క్రైస్తవనాడు పేపర్లు పంపుతున్నాం. క్రిస్టియన్ డైరెక్టరీలో చూసి మాకు ఉత్తరం వ్రాసినందుకు, చందా దారులై పోత్సాహించాలనుకుంటున్నందుకు మీకు మా కృతజ్ఞతలు. చందాలు మీరు ఎం.ఓ., డి.డి., చెక్కు, ఎలా పంపినా పర్వాలేదు. లేదా **"CHRISTAVANAADU"** పేరున **ICICI Bank** అకౌంట్ నెంబరు **631605008664** కు ఆన్‌లైన్ ద్వారా మీ ఊర్లోనే జమచేయవచ్చు. మీరు మీ ఫోన్ నెంబరైనా మాకు తెలియజేయలేదు. పత్రికలు మీకందినవో లేదో కూడా మాకు తెలియట్లేదు. ఇది చదివిన తర్వాతైనా మీ ఫోన్ నెంబరు తెలియజేయగలరు. సంప్రదించుటవలన మన సంతోషం పరిపూర్ణ మౌతుందని నా నమ్మిక. పాఠకులెవరైనా మాకు ఉత్తరాలు వ్రాసేటప్పుడు ఫోన్ నెంబరు ఉంటే అదే ఉత్తరంలో తెలియజేయాలని విన్నవిస్తున్నాం. మీ ఉత్తరాలు మాకెంతో ఆదరణ కలుగజేస్తాయి. పాఠకులు వ్రాసిన ప్రతి ఉత్తరం చదువునప్పుడు నేనెంతో ఆత్మీయానందానికి లోనవుతుంటాను.

• • • • • • • • • • • • • • • • • • • • • • • • • •

### బ్రదర్ యోసేపు, క్రీస్తుసంఘం, గల్లవానిపాలెం :

యవ్వనస్థుల, కూటమిని గూర్చి తెలియజేసారు.

జవాబు : బ్రదర్ యోసేపు గార్కి, మీరు మీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన యవ్వనస్థుల కూటమికి మేము హాజరు కాలేకపోయినందుకు ఒకింత బాధనిపించింది. మీరు మమ్మల్ని గుర్తుంచుకొని తెలియజేసినందుకు కృతజ్ఞతలు. మీ సంఘ కార్యక్రమాలు మాకు తప్పని సరిగా తెలియజేస్తుండండి. వీలును బట్టి వచ్చి పాల్గొంటాను. లేదా జరిగిన వివరాలు మాకు ఫోటోలతో సహా పంపితే తప్పక వీలును బట్టి ప్రచురించగలం. మీరు మీ కార్యక్రమాలను మాకు తెలిపినందుకు మరోమారు మీకు మా కృతజ్ఞతలు.

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

పాస్టర్ ఎం.మోహన్‌రావు గారి ఆధ్వర్యంలో 14-07-09న నిర్వహించబడిన సంపూర్ణ రాత్రి ప్రార్థన వివరాలు తదుపరి సంచికలో వస్తాయి.


## వధువు కావలెను

బ్రాహ్మణ కులమునుండి క్రైస్తవునిగా మారి విశాఖపట్నంలో 60 లక్షల ఆస్తిపరుడై వ్యాపారములో నెలకు 40 నుండి 60 వేలు పంపాదించుకొనుచున్న 31 సం॥ల అందమైన యువకునికి తగిన యోగ్యతలు గల వధువు కావలెను

సంప్రదించండి : 94 401 201 94

విశాఖలో... ప్రతి నెల ఆఖరి శనివారం

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారి

ప్రసంగాలు!

కళాభారతి ఆడిటోరియం,

మద్దిలపాలెం

సా॥ 6 గం॥ల నుండి

అందరూ ఆహ్వానితులే...




"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!? అయితే వెంటనే మాకు తెలియజేయండి

మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి

చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.

క్రైస్తవనాడు 4వ సంవత్సర ప్రత్యేక సంచిక మనందరికి ఆధ్యాత్మిక మేలులు కల్గించు రచనలతో రావాలని ప్రార్థించుడి!

-ఎడిటర్


## సంపూర్ణ రాత్రి ప్రార్థన

ప్రతి నెల 2వ మంగళవారం రాత్రి మున్సిపల్ కళ్యాణమండపం, మల్కాపురం (మెయిన్‌రోడ్ ప్రక్కన) సంపూర్ణ రాత్రి ప్రార్థన జరిపించబడును. కావున కాపర్లు కాపరులారా! మీ సంఘములతో తరలిరండి.

*వివరములకు:*

94403 70891,

98498 60994



ప్రేమతో ఆహ్వానించువారు

పాస్టర్ యం. మోహనరావు

డైరెక్టర్- క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్

మరియు స్థానిక సంఘముల సహకారంతో....


## తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**

### సైన్స్

- ❖ భూగర్భ జలాల ప్రక్రియ వల్ల గరాటా ఆకారంలో ఏర్పడిన రంధ్రాలను నిమజ్జనీకృత రంధ్రాలు అని పిలుస్తారు.
- ❖ ఒకవైపున భూమితో మరొకవైపున సముద్రంలోనికి చొరబడి ఉండే స్వరూపాలు స్పిట్‌లు అని అంటారు.
- ❖ సూర్యుని నుంచి బయలుదేరే సౌరశక్తిని సూర్యకిరణం అంటారు.
- ❖ సూర్య పరిభ్రమణాన్ని కాస్మిక్ సంవత్సరం అని అంటారు.
- ❖ ఆల్బెడో పరిమాణం ఎక్కువగా ఉండేది తాజాగా మంచు కురిసిన ప్రదేశం.
- ❖ ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గిపోవడాన్ని ఉష్ణోగ్రతా క్షీణతాక్రమం అని అంటారు
- ❖ అల్పపీడన వ్యవస్థ వృత్తాకారణంలో ఉండే దానిని ద్రోణి అంటారు.
- ❖ ఎగురవేత అనే పదాన్ని ఉపయోగించిన వారు వాల్డర్.
- ❖ ప్రపంచంలో అతిపెద్ద మంచినీటి సరస్సు సుపీరియర్ సరస్సు.
- ❖ సూర్యుని నుంచి బయరుదేరే సౌరశక్తిని సూర్యవికిరణం అని అంటారు.
- ❖ రాత్రింబవళ్లు 0డిగ్రీల అక్షాంశం వద్ద ఇంచుమించు సమానంగా ఉంటాయి.
- ❖ ఉష్ణోగ్రతను కొలిచే పరికరాలు 1.థర్మోగ్రాఫ్ 2.బర్టన్‌ట్యూబ్ 3.ఫెరోమీటర్
- ❖ భూమధ్యరేఖా ప్రాంతంలో సంవాహన వర్షపాతానికి కారణం 'వ్యాపార పవనాలు'
- ❖ సముద్రమట్టం వద్ద వాతావరణ పీడనం 1013 ఎం.బి.

### చరిత్ర

- ❖ క్రీస్తుశకం 1590-91 ప్రాంతంలో చార్మినార్‌ను నిర్మించింది మహ్మద్ కులీ కుతుబ్‌షాహీ
- ❖ ప్రఖ్యాతిగాంచిన 'గంగావతరణ శిల్పం' మామల్లపురంలో ఉంది.
- ❖ క్రీస్తుశకం ఒకటి, రెండు శతాబ్దాల మధ్యకాలంలో నిర్మించిన ఉదయగిరి, ఖండగిరి పర్వతాలలోని గుహాలయాలు ఒరిస్సాలో ఉన్నవి.
- ❖ ప్రదర్శకులు కామిల్ అనే అద్దాల దుస్తులు మణిపురి నాట్యంలో ధరిస్తారు.
- ❖ మధ్య యుగాల కాలంలో ఆల్వార్ ప్రాంతం గాజు పరిశ్రమకు ప్రసిద్ధి చెందినది.
- ❖ నానియా, మాలంగి కులాలు ఉప్పు, సాల్ట్ వాటర్ ఉత్పత్తికి ప్రసిద్ధి చెందినవి.
- ❖ దక్కను పాలకులు మధ్య యుగాల కాలంలో ఇస్తవా కౌలతలను చేపట్టారు. ఇస్తవా అనగా భూమి శిస్తులో మదింపు రాయితీ ఇవ్వడం.
- ❖ గురునానక్ తన బోధనలలో కుటుంబం, సమాజంలో స్త్రీల పాత్రల ప్రాధాన్యతను గుర్తించాలని తెలిపారు.
- ❖ మొదటి రాజేంద్ర చోళుడు సిలోన్‌ను జయించాడు.
- ❖ మొదటి విజయాబాహుడు బహిష్కరించేంత వరకు ఉత్తర సిలోన్‌ను చోళులు పరిపాలించారు.

### జి.కె.

- ❖ తల వెంట్రుకలు మనిషి ఆరోగ్య స్థితిని తెలియజేస్తాయి.
- ❖ వేరుశనగ పంటకు అనువైన నేల ఎర్రరేగడినేల.
- ❖ క్లోరోఫిల్ మొక్క ఆకులు పచ్చగా ఉండేటందుకు ఉపయోగపడుతుంది.
- ❖ గూడు నిర్మించుకోలేని పక్షి కోకిల.
- ❖ గాలి తగలడం వల్ల ఇనుప పనిముట్లు తుప్పు పడతాయి.
- ❖ తుప్పు పట్టిన వస్తువులు గుచ్చుకోవడం వల్ల ధనుర్వాతం వస్తుంది.
- ❖ బోదకాలు వ్యాధి దోమల వల్ల వస్తుంది.
- ❖ ఈగలు రక్తవిరేచనాలు కలిగించే సూక్ష్మక్రిములను వ్యాపింపజేస్తాయి.
- ❖ కుక్కర్‌లో వండటం వల్ల పోషకాల నష్టం తక్కువగా ఉంటుంది.
- ❖ నూనెలో వేయించిన పదార్థాలు త్వరగా జీర్ణం కావు. వేయించడం వల్ల విటమిన్లు కోల్పోతాయి.
- ❖ రిఫ్రిజరేటర్‌లో నిల్వ ఉంచిన పదార్థాలు చెడిపోవు.
- ❖ లవణ మిశ్రమ ద్రావణంలో పంచదారకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తారు.
- ❖ పిల్లలకు చలికాలంలో ఎక్కువగా డిప్తీరియా వ్యాధి వ్యాపిస్తుంది.
- ❖ చైనీయులు సప్తర్షి మండలాన్ని కాడగిన్నె అని పిలుస్తారు.
- ❖ టెలివిజన్ కంటికి కనీసం రెండున్నర మీటర్లు దూరం ఉండాలి.
- ❖ మూత్రపిండాలు చిక్కుడుగింజల ఆకారంలో ఉంటాయి.
- ❖ రసాంకురాలు నాలుకపై రుచిని తెలియ జేస్తాయి.
- ❖ విటమిన్ల లోపం వల్ల నాలుక ఎర్రబడి పుండ్లు ఏర్పడతాయి.
- ❖ ఆరోగ్యవంతమైన మానవుని గుండె నిమిషానికి సుమారు 72సార్లు కొట్టుకుంటుంది.

## ★ నా బాధను నా వేదనను కనుగొనుము; నా పాపములన్నింటిని క్షమింపుము

బైబిలుపై అనేకులకున్న ప్రతీ సందేహం పటాపంచలుగావించే....
ధుర్భోధకులకు చెక్ పెట్టే...?!

# "దేవుని జ్ఞానము చెప్పినదేమనగా"

## నెఫీలీయులు... ఓ వివరణ.... ①



*తప్పుడు బోధకులను గమనించండి; వారి బోధలు లేఖనాను కూలమా, కాదాయని లేఖనాలతో సరిచూడండి.*

***నెఫీలీయులు అంటే శూరులు, పరాక్రమశాలులని బైబిలు వివరణ.***

నెపీలులంటే హిందూ గ్రంథాల్లోనున్న 'రాక్షసులని' బోధిస్తారు కొందరు. వారి దేహము సుమారు 72 అడుగులని చెబుతుంటారు. ఇవన్నీ అర్థం పర్థంలేని బోధలే సుమా! నెపీలులను గూర్చి బైబిల్లో శూరులని వ్రాయబడింది. వారు ఉన్నతదేహులనియు వ్రాయబడింది. అందువల్ల కొందరు వారినేమో రాక్షసులని, ఇతర గ్రహాలనుండి వచ్చినవారని బోధిస్తూ తమకున్న తెలివితేటల్ని లోకానికి కనబర్చుకోవాలనుకుంటున్నారు. బైబిలును పరిశోధిస్తూ దేవుని ఉద్దేశ్యపూర్వకంగా అవగాహన చేసుకున్నవారికి "వారిబోధల్లో" నిజం లేదన్నది తేటతెల్లం అవుతుంది. కావున విశ్వాసులైనా, మరెవరైనా బైబిలును చదివేటప్పుడు ఆయా విషయాలను గూర్చిగాని, ఆయా పదాలను గూర్చి గాని బైబిల్లో ఇంకెక్కడైనా ఉన్నవా అని వెదకాలి. దొరికిన తర్వాత రెండింటినీ లేక అనేకం ఉంటే వాటన్నిటిని సమకూరుస్తూ విషయాన్ని అవగాహన చేసుకోవాలి. తద్వారా మాత్రమే బైబిలును దైవికంగా బోధించగలం. లేఖనాల్లో సంక్లిష్టంగా ఏవైనా కన్పిస్తే వాటిని గ్రహించేంతవరకు శ్రమించాలి. విజ్ఞుల్ని అడిగి తెల్సుకోవాలి. అంతెందుకు మన ఆసక్తినిబట్టి దేవుడే మనకు తోడై బైబిలును నేర్పుతారు. నెఫీలీయులనే కాక భూమిపైనున్న సమస్త జనాంగాన్ని, పశుపక్ష్యాదులను సహితం జలప్రయళయంలో దేవుడు నశింపజేసినట్లు ఆదికాండం 6:3 నుండి 7 వరకు చదువగలం. కాబట్టి వారందరూ నశించి పోయారని ఇక లేరని గ్రహించాలి. కానీ అప్పటివారిలో నోవాహు నీతిమంతుడైయుండెను గాబట్టి యెహోవా కటాక్షముచే రక్షించబడెనని తదుపరి వచనాల్లోనే చూడగలం. నోవాహుతో బాటే అతని ముగ్గురు కుమారులు, కోడళ్లు ఓడ ద్వారా రక్షించబడి నట్లును చూడగలం. జలప్రళయం తర్వాత నోవాహు సంతానం ద్వారా మాత్రమే జనములు పుట్టుకొచ్చారని బైబిలు చెప్తుంది. ఇదంతా అప్పటికి కొన్ని తరాల తర్వాత జీవించిన మోషేచే దేవుడు వ్రాయించారు. మోషే తాను చూడనిది ఎలా వ్రాసుంటాడు? అన్న అనుమానం వచ్చిన వారికి అదే జవాబు. అందువల్ల దేవుడే బయల్పరచగా మోషే రచించాడని బోధిస్తున్నాం. అందుకు బైబిల్లో బలమైన సాక్ష్యాలున్నవని మనకు తెలుసు. మోషేకు దేవుడు అబద్ధాలు చెప్పి వంశావళులు వ్రాయిస్తారా? ఎట్టి పరిస్థితుల్లోను దేవుడు అలాచేయరు. ఎందుకంటే ఆయన

*(7వ పేజీలో...)*




## క్రైస్తవనాడును మొదటి నుండి అభిమానించి ఆదరించిన/ ఆదరిస్తున్న వీరికి మా హృదయపూర్వక వందనాలు

బ్రదర్ **గండి సామ్యూల్ జాన్** గారు, విశాఖ
జయశాలి **పి.డి.సుందరరావు** గారు, విశాఖ
బిషప్ డా. **కె. జాన్‌పీటర్** గారు, ఎన్.ఎ.డి. విశాఖ
బిషప్ **జి. పరిశుద్ధబాబు** గారు, మచిలీపట్నం
బిషప్ డా. **కె.ఆర్. సింగ్** గారు, విశాఖ
రెవ.డా.**అరుణ్ కుమార్ కె.మహంతి** గారు, విశాఖ
రెవ.డా. **ఎం. ఎ. పాల్** గారు, విశాఖ
రెవ.డా. **సరోజినీ, దేవదాస్** దంపతులు, విశాఖ
రెవ.డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారు, విశాఖ
రెవ.డా. **ఎం. మోహనరావు** గారు, విశాఖ
రెవ.డా. **పి. యేసుపాదం** గారు, విశాఖ
రెవ.డా. **సిహెచ్. అర్జునరావు** గారు, విశాఖ
అపో.**యనమల ఐజక్** గారు, విశాఖ
రెవ.డా **ఎస్. శైలస్ ప్రకాశ్** గారు(మారనాత), విశాఖ
రెవ.డా.**జె.ప్రేమ్‌చంద్** దంపతులు, విశాఖ
బ్రదర్ **జోసఫ్ అబ్దుల్** గారు, విశాఖ
బ్రదర్ **తాజుద్దీన్ మసీహా** గారు, విశాఖ
రెవ. **షాలేమ్ ఇశ్రాయేలు** గారు, విశాఖ
రెవ. **విన్సెంట్ జకర్యా** గారు, విశాఖ
బ్రదర్ **ఇ.నారాయణ రావు** గారు(బెతెస్థ), విశాఖ
బ్రదర్ **వై. రామ్మోహనరావు** గారు, ఎం.వి.పి. విశాఖ
బ్రదర్ **ఎం. సుధీర్ కుమార్** గారు,(అచ్యుతాపురం) విశాఖ
రెవ.డా. **ఎ.జె. సాల్మన్** గారు,ఎంవిపి, విశాఖ
రెవ.డా.**వేన్ జోసఫ్** గారు, అరకు, విశాఖ
పాస్టర్ **కె.వై. కృపానందం** గారు, విశాఖ
రెవ.డా.**సామ్యూల్ కర్మోజి** గారు, విశాఖ
రెవ.జి. **జాన్‌పీటర్** గారు, విశాఖ
రెవ.డా. **బోగి శాంతారావు** గారు, విశాఖ
డా. **లూక్** గారు, కంచరపాలెం, విశాఖ
బ్రదర్ **బి.ఎస్.వి.ఆర్. కుమార్** గారు, విశాఖ
బ్రదర్ **వి. సత్యనారాయణ** గారు, ఆటోనగర్, విశాఖ
పాస్టర్ **ఎ. రవిబాబు** గారు, గాజువాక
రెవ. **జోసఫ్ రవీంద్ర** గారు, గుడ్లవానిపాలెం,విశాఖ
బ్రదర్ **పి. చంద్రశేఖర్** గారు,మాధవదార, విశాఖ
బ్రదర్ **కె.చిట్టిబాబు** గారు,పి & టి కోలనీ, విశాఖ
పాస్టర్ **పి. చంద్రశేఖర్** గారు, అగనంపూడి,విశాఖ
పాస్టర్ **ఎస్.రాజు గారు & రవి** గారు, గాజువాక
పాస్టర్ **జీవానంద్** గారు, ఓల్డ్ డైరీఫాం,విశాఖ
బ్రదర్ **ఒ. జయప్రసాద్** గారు, ఆరిలోవ,విశాఖ
రెవ.డా. **సుందర్ సింగ్** గారు,ఎబి చర్చ్, విశాఖ-1
ఇంజినీర్ **డి. రాజారావు** గారు,సీతమ్మధార, విశాఖ
పాస్టర్ **ఎం.సామ్యూల్ సుమిత్రుడు** గారు, విశాఖ
పాస్టర్ **బి. లాజరు** గారు,సంజీవయ్య కోలని, విశాఖ
బ్రదర్ **వి. ప్రకాశ్** గారు(వేడ్స్), విశాఖ
పాస్టర్ **కృపారక్షణ** గారు,పిఎం పాలెం,విశాఖ
బ్రదర్ **సుబ్బారావు** గారు(సాహితి సెరామిక్స్)
రెవ. **పి.బాస్కర రాజు** గారు కొమ్మాది, విశాఖ
పాస్టర్ **ఎ.దేవరాజు** గారు, సింహాచలం
పాస్టర్ **జి. అరుణ్ పాల్** గారు, పెదగదిలి,విశాఖ
పాస్టర్ **వి. ఇమ్మానుయేలు** గారు, పెదగదిలి
పాస్టర్ **డి.ఎస్.ఎన్.రాజు** గారు, గాజువాక
పాస్టర్ **ఎం. విజయకుమార్** గారు, కెఆర్ఎం.కోలని
బ్రదర్ **ఎం. దేవరాజులు** గారు,
రెవ.**ఎం.జి. మోజెస్** గారు, పిఎం.పాలెం, విశాఖ
రెవ. **జి.మాథ్యూ పీటర్** గారు, విశాఖ
మిస్టర్ **పి.రమేష్** గారు, మర్రిపాలెం,విశాఖ
బ్రదర్ **కె. బాబురావు** గారు, స్టీల్‌ప్లాంట్
మిస్టర్ **టి.గ్లాడ్‌స్టోన్** గారు, సిద్దార్ధనగర్, గాజువాక
రెవ.**ఎస్.డి. ప్రసన్న కుమార్** గారు, ఉప్పాడ
బ్రదర్ **కె.యు.ఎం.అచారి** గారు, గాజువాక
బ్రదర్ **మన్యం పాపారావు** గారు, విశాఖ
బ్రదర్ **ఎస్. ప్రభాకర రాజు** గారు, పిఎం. పాలెం
బ్రదర్ **ఎల్.వి. రావు** గారు, గాజువాక
బ్రదర్ **సిహెచ్. మల్లికార్జున రావు** గారు, విశాఖ
బ్రదర్ **కె. సుబ్బారెడ్డి** గారు, అనకాపల్లి
బ్రదర్ **జాన్ మిల్టన్** గారు, సిద్దార్థ నగర్, గాజువాక
శ్రీ **వి. క్రిష్ణ ప్రసాద్** గారు, హైద్రాబాద్/విశాఖ
అపో.**అద్దంకి రంజిత్ ఓఫీర్** గారు, హైద్రాబాద్
రెవ.డా.**థియోడర్ వెస్లీ** గారు, తుని
రెవ. **నోబెల్ నిర్మల్ కుమార్** గారు,హైద్రాబాద్
బ్రదర్ **ఎం.సామ్యూల్ రాజు** గారు, బిక్కవోలు
బ్రదర్ **స్టీఫెన్ ఎం. సుందర్** గారు, గుంటూరు
బ్రదర్ **జి. రాజేష్ బాబు** గారు, నల్గొండ
బ్రదర్ **టి.డి.ఎస్. కుమార్** గారు, యలమంచిలి
పాస్టర్ **బి.జె.వి. ప్రసాద్** గారు, అడ్డురోడ్డు
రెవ.డా. **డేవిడ్ కిరణ్ కుమార్** గారు, అడ్డురోడ్డు
పాస్టర్ **కొలగాని శ్రీనివాసరావు** గారు, అనకాపల్లి
పాస్టర్ **పోతుల జయపాల్** గారు, అనకాపల్లి
పాస్టర్ **బి. యెహోను** గారు, అనకాపల్లి
పాస్టర్ **యజ్ఞమూర్తి వేణుగోపాల్** గారు,విజయవాడ
రెవ.డా.**పి.సుందర్ సింగ్** గారు, భీమిలి
బ్రదర్ **వి.పాల్‌రెడ్డి** గారు, యలమంచిలి
రెవ.డా. **ఎమ్. జాన్ మోజెస్** గారు, తగరపువలస
బ్రదర్ **కె. ఫ్రాన్సిస్ సుధాకర్** గారు, అనకాపల్లి
బ్రదర్ **ఎస్.ఆర్. తిరుగుళ్ల** గారు, చీపురుపల్లి
పాస్టర్ **జోబ్ సుదర్శన్** గారు, అరుకు
డా.**హెర్బర్ట్** గారు, బొబ్బిలి
పాస్టర్ **వి.డేవిడ్ రాజు** గారు, యలమంచిలి
బ్రదర్ **ఎస్. సోలమన్** గారు, కొటవురట్ల
పాస్టర్ **గంటా తిమోతి** గారు, బొబ్బిలి
**కృష్ణ మాస్టారు** గారు, పొందూరు
బ్రదర్ **పి.ఎ. స్వామి** గారు, శ్రీకాకుళం
డా.**జె.కృపానందం** గారు, శ్రీకాకుళం
పాస్టర్ **టి.వి. బాస్కరరావు** గారు, అనకాపల్లి
రెవ.డా. **డి.జె.మోహన్‌కుమార్** గారు, తగరపువలస
పాస్టర్ **ఎన్.జె. ఆనంద్ కుమార్** గారు, అనకాపల్లి
పాస్టర్ **కె.ఎం. మోహనరాజు** గారు, లంకెలపాలెం
రెవ.**వి.ప్రభుకుమార్** గారు, హైద్రాబాద్
పాస్టర్ **ఎన్. మోజెస్** గారు, యలమంచిలి
బ్రదర్ **లేవి తిమోతి నాయుడు** గారు, బీమిలి
బ్రదర్ **జి.జయకుమార్** గారు, కొండకర్ల
రెవ. **అబ్రహాం** గారు (అమలోద్భవి), తగరపువలస
డా.**దిలీప్ కుమార్** గారు, జి.సిగడాం,శ్రీకాకుళం
బ్రదర్ **బి. విజయకుమార్** గారు, కాకినాడ
బ్రదర్ **జేమ్స్** గారు(బాప్టిస్టుచర్చి), తగరపువలస
రెవ.కె. **కృపాస్టీవెన్** గారు, పాయకరావు పేట
బ్రదర్ **ఆకుమర్తి డానియేలు** గారు, కాకినాడ
బ్రదర్ **రెలంగి ఫణి** గారు, రాజమండ్రి
బ్రదర్ **బాబు** గారు(అమలోద్భవి), నర్సీపట్నం
పాస్టర్ **జి. జాషువా** గారు(అగాపే), అనకాపల్లి
బ్రదర్ **టి.ఎస్.ఆర్.ప్రసాదరెడ్డి** గారు, వెస్ట్ గోదావరి

రెవ.డా.**ఎం. విజయాచిత్రాంజన్** దంపతులు, విశాఖ
సిస్టర్ **వి. పద్మావతి** గారు, నక్కపల్లి
సిస్టర్ **వైడూర్యం** గారు, విశాఖ
సిస్టర్ **ఎం. పుష్పకల** గారు, రాంనగర్, విశాఖ
సిస్టర్ **ఎం.ఎస్. సామ్యూల్** గారు, గోపాలపట్నం
సిస్టర్ **బి.జి. విక్టోరియా** గారు, సుజాతనగర్
సిస్టర్ **మాణిక్యం మోహన్** గారు, మధురవాడ
సిస్టర్ **జి. ఎస్తేరు** గారు, పిఎం.పాలెం.

*ఎయిర్‌పోర్టు బాపిస్ట్ చర్చ్(విశాఖ) సంఘ పెద్దలు:*
మిస్టర్ **ఎం. దేవానంద్** గారు, ప్రెసిడెంట్
మిస్టర్ **ఎం.పి. సోలోమోన్‌రాజు** గారు, సెక్రటరీ
మిస్టర్ **సిహెచ్. కుటుంబరావు** గారు, ట్రెజరర్
మిస్టర్ **జి. హెరాల్డ్ విలియం** గారు, వైస్ ప్రెసిడెంట్
మిస్టర్ **వి. ఎజ్రాదానం** గారు, జాయింట్ సెక్రటరీ
మిస్టర్ **కె.జె.భుజంగరావు** గారు,జాయింట్ ట్రెజరర్

*ఆంధ్రా బాప్టిస్టు చర్చి (విశాఖ -1) పెద్దలకు*

బైబిలుపై అనేకులకున్న ప్రతీ సందేహం పటాపంచలుగావించే....

ధుర్భోధకులకు చెక్ పెట్టే...?!

# "దేవుని జ్ఞానము చెప్పినదేమనగా"

## నెఫీలీయులు... ఓ వివరణ.... ①



*(6వ పేజీ తరువాయి.....)*

అబద్ధ మాడనేరని వాడని బైబిలు చెబుతుంది. అయినా అబద్ధాలాడేవాడు దేవుడెలా అవగలడు? కావున తన వారిచే పూర్వచరిత్రను గ్రంథస్తం చేయించునపుడు తగు జాగ్రత్తలు దేవుడు తీసుకొంటారన్నది నాకున్న బలమైన నమ్మకం. మీకా నమ్మకం ఉందా లేదాయన్నది నాకనవసరం. అది మీ మీ విజ్ఞతకే విడిచి పెడుతున్నాను. నోవాహు సంతతులనుగూర్చి దేవుడు వ్రాయిస్తూ మనకిచ్చిన ఆధారాన్ని నమ్మాలా వద్దా? మీరే చెప్పండి. నమ్మాలిగా! అయితే ఆ వచనమేంటో చదవండి.

**★ వారివారి జనములలో వారి వారి సంతతుల ప్రకారం నోవాహు కుమారుల వంశములు '<u>ఇవే</u>'. జలప్రవాహము గతించిన తరువాత '<u>వీరిలో</u>' నుండి జనములు భూమి మీద వ్యాపించెను.**

పై లేఖనం బట్టి జలప్రళయం తర్వాత నోవాహు వంశము అనగా కుమారులద్వారా విస్తరించినవి "ఇవే" అని వ్రాయబడింది. అంటే వేరే విధమైన వారెవరూ లేరనే దేవుడు స్పష్టీకరించినట్లు గ్రహించాలి. ఈ వంశావళిలోనున్న వాడే నిమ్రోదు. నిమ్రోదు కూషుకు కొడుకని దేవుడు చెప్పి వ్రాయించినది నిజమా? లేక సాతానుకు కొడుకని ఆధారమే లేని దుర్భోధలు బోధించు లోకజ్ఞానులనుకొంటున్న వారి మాటలు నిజమా? ఆలోచించండి. నిమ్రోదును గూర్చి దేవుడింకొక సాక్ష్యం కూడా ఇచ్చారు. అదేదనగా అతడు భూమిమీద అనగా అప్పుడున్న జనాంగములో పరాక్రమ శాలియైయుండుటకు ఆరంభించెను అని చదువగలం. మరియు నిమ్రోదు యెహోవాయెదుట పరాక్రమముగల వేటగాడనియు చదువగలం. అతడు "దేవునియెదుట" అని వ్రాయబడిందాన్ని బట్టి బైబిల్లో అనేక వచనాలు ఆధారంగా గ్రహిస్తుంటే... అతడు దుష్టుడు మాత్రం కాదని ఎవరైనా సుళువుగా గ్రహించగలరు. దుష్టుడైతే దేవుని ఎదుట పరాక్రమం చూపించి బ్రదుకగలడా! అతడి గురించి వ్రాయబడిందాని అర్థం అతడు దేనికీ భయపడని "<u>వేటగాడని</u>" దేవుడే అతనికి కితాబిచ్చారు. అనగా ఎంతటి జంతువైననూ అతని పరాక్రమం ముందు దిగదుడుపేనని గ్రహించాలి. అందువల్లే "యెహోవాయెదుట పరాక్రమముగల వేటగాడైన నిమ్రోదువలె అని లోకోక్తి కలదు" అని ఆదికాండం **10:9** లో మోషేచే "<u>దేవుడు వ్రాయించారు</u>". దేవుడే నిమ్రోదును గూర్చి ముందుగా వ్రాయుస్తూ.... అతడు భూమిమీద పరాక్రమశాలియైయుండుటకు ఆరంభించెను అని ఉంది. అంటే నిమ్రోదు పరాక్రమంగా ఉండేందుకు ఇష్టపడి అందుకు తగిన విధంగా ప్రయత్నించెనని గ్రహించుకోవాలి. దేవుడు అతని ప్రయత్నాన్ని సఫలం చేసారు. గాబట్టే అతడు పరాక్రమశాలియైనాడాని గ్రహించుకోవాలి. అతని పరాక్రమం దేవుని యెదుట వేటగానిగా దీవించబడింది. అందువల్లే అతని పేరున లోకోక్తి కూడా వెల్లివిరిసిందని తెల్సుకోవాలి. దేవుని యెదుట మనం లోకంకోసం చేసిన ప్రతి పనీ అలాగుననే ఆశీర్వదించబడుతుంది. దేవునిచే సాక్ష్యం పొంది గ్రంథస్తం చేయించబడుతుందనుట నిర్వివాదాంశం! దేవునికి వారే పిల్లలుకాదు, మనమూ పిల్లవే. మనందరి యెడల ఆయన ఒకేలా తన చిత్తాన్ని కలిగి ఉంటారు. ఆయన పక్షపాతం లేని దేవుడు. గొప్ప గొప్ప కార్యలు చేసినట్లు వ్రాయబడిన ఏలీయాను గూర్చే మీ వంటివాడే అని ఏలీయాను మనతో సమానునిగా వ్రాయించిన దేవుడు ఎంతమంచివాడో గ్రహించి ఆరాధించండి. ఆయన ప్రేమను అందరికి ప్రకటించండి. అందరినీ సమదృష్టితో చూసే దేవుడాయన. మనం ఆయన యెదుట చేసే పనులను దీవిస్తుండుటచే మనకు లోకంలో గుర్తింపువస్తుందని తెల్సుకోవాలి. చేసేపనులబట్టియే గుర్తింపు నిస్తారు దేవుడు. పనికి తగిన ఫలమిచ్చే దేవుడాయన. ఎక్కువ పనిచేస్తే ఎక్కువ, తక్కువ పనిచేస్తే తక్కువ. అది మనల్ని బట్టే ఉంటుంది. మనం చేసే పనియెక్క పరమార్థం దేవుని హృదయానుకూలమై ఉండాలి. ఆయన చిత్తాన్ని మాత్రమే మనం చేసేపని ప్రకటిస్తుందా లేదాయని ఎల్లప్పుడు సరిచూసుకోవాలి. మన ఆలోచనలు, మన చిత్తప్రకారం చేస్తే మనకంటే చిన్న వారిచే బుద్ధి చెప్పించగల సమర్థుడే దేవుడని తెల్సుకొనుట విజ్ఞుల లక్షణం. దాన్ని బట్టే లోకంలో మనకెంత కీర్తి ప్రతిష్టలున్ననూ ఒక చిన్నవాడు నిలబెట్టి తప్పును చూపితే ఏం లాభం? ఆలోచించాలి. అలా తప్పు చూపిన వారిపై కోపించక దేవునివాక్యానికి లోబడి సరిచేసుకొనుటకే ప్రాధాన్యమివ్వాలి. అట్టి వారు మరెక్కువ దైవ కృపకు పాత్రులై విరాజిల్లుదురు. లేఖనాల ద్వారా దేవుడు మనకు నిరంతరం నేర్పుతున్నదదే. నిమ్రోదును గూర్చి ఇంకో మాట నిమ్రోదు సాతానుకు పుడితే దేవునికి తెలియదా? తెలియకపోతే ఆయన్ను దేవుడని పిలవలేం! నిమ్రోదు సాతానుకు పుట్టాడని తెలిసీ... ఆయా జనాంగములన్నియు నోవాహు కుమారుల వంశములనే అబద్ధాన్ని దేవుడు మోషేచే ఎందుకు మన కోసం వ్రాయిస్తారు. ఒకరికి పుడితే ఒకరి పేరు చెప్పి దేవుడు మనల్ని మోసం చేస్తారా? అట్టి ఆలోచనే పాపం. నిమ్రోదుకు, యేసుక్రీస్తు వంశావళికి లింకు పెట్టి అట్టి దుర్భోధకులు తమ పబ్బం గడుపుకొనుటకు ప్రయత్నిస్తున్నారని వింటున్నాం, జాగ్రత్త సుమా! అందుకు తగ్గ వివరణా ఇస్తాం. చదివి లేఖనానుకూలంగా బలపడండి.

పరాక్రమశాలులని నెపీలీయుల గురించే మాత్రమే బైబిలు చెప్పుటలేదు! హెబ్రోనీయులను గురించి దావీదు విచారింపగా వారందరికి పెద్దగా యెరీయా అనువాడు కనబడ్డాడు. ఆ హెబ్రోనీయులలో గిలాదు దేశములోని యాజేరునందున్న వారు పరాక్రమశాలులుగా కనబడిరని బైబిల్లో చూడగలం. యెరీయా అనువాడు హెబ్రోను పెద్ద కుమారుడు. కహాతు లేవికి కుమారుడు. లేవి 130 ఏండ్లు బ్రదికెను. లేవి అనువాడు యాకోబుకు పుట్టిన వాడు. యాకోబుకు లేయాకు పుట్టిన 3వ కొడుకు. లేవి అంటే 'హత్తుకొనియుండు' అని అర్థం. యాకోబు నుండియే దేవుని జనాంగమెుచ్చింది. పరాక్రమ శాలులనబడిన హెబ్రోనీయులకు మూలపురుషుడు యాకోబు. పరాక్రమశాలులంటే నెపీలీయులే అనుకొని పొరబడి బోధించుట ఎంతమాత్రం లేఖనానుసారం కాదు సుమా! దేవుని (వాక్యం) ఎదుట తన్నుతాను తగ్గించుకున్నవాడు మరి ధన్యుడని నాకన్పిస్తుంది. వాక్యంలో గల నిజం తెలుస్తున్నపుడు దానిని గౌరవించాలి. దాని కనుకూలంగానే మనలో మార్పురావాలి. <u>*మనమే మారాలిగాని లేఖనాన్ని మనబోధల కనుకూలంగా మార్చుకొనుట భావ్యంకాదు. వాక్యం దేవుని మాట. దానిని విభేదించి దాని కెదురెళ్లుట నాశనానికే అని ఎవరైనా గ్రహించుకోవాలి.*</u>

**దీనిపై మీ సందేహాలు, ప్రశ్నలు ఉంటే మాకు వెంటనే వ్రాయండి. వాటికి తగిన జవాబు ఈ శీర్షికలోనే ఇవ్వబడుతుంది.**

**మా కొరకు, 4వ సంవత్సర ప్రత్యేక సంచిక కోసం ప్రార్థించండి**

### టిప్స్

※ పచ్చిమిరపకాయల్ని ఎక్కువగా తరిగినప్పుడు చేతివేళ్ల మంటతగ్గాలంటే చల్లని పాలలో కొద్దిసేపు ఉంచాలి.

※ పూరీలను, పకోడీలను వేయించేటప్పుడు నూనెలో అరటీస్పూన్ ఉప్పు వేస్తే నూనె ఎక్కువ పీల్చుకోకుండా ఉంటాయి.

※ చిక్కుళ్లు, పచ్చి బఠాణీలు, ఆకుకూరలు ఉడకబెట్టేటప్పుడు ఒక టీస్పూన్ పంచదార కలిపితే సహజమైన రంగుని కోల్పోవు.

※ యాపిల్ తొక్కలను కొద్దిసేపు పాన్‌లో వేసి ఉడకబెడితే అల్యూమినియం పాన్‌లు కొత్తగా మెరుస్తాయి.

### హెల్త్

※ తాజా చెరుకు రసంలో ప్రకృతి సిద్ధమైన పంచదార ఉండటం వల్ల తక్కువ కేలరీస్‌ని శరీరానికి అందజేస్తుంది.

※ చెరుకు రసాన్ని సేవించడం వల్ల చలికాలం చర్మం పొడిబారకుండా, పగుళ్లు రాకుండా కాపాడుతుంది. క్యాల్షియం, మెగ్నీషియం, చెరుకు రసంలో పుష్కలంగా ఉంటాయి కాబట్టి ఎముకల బలహీనతని దూరం చేస్తుంది.

※ క్యాల్షియం, కాపర్, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, పాస్పరస్, పొటాషియం, సోడియం, విటమిన్లు రేగుపండ్లలో పుష్కలంగా ఉండటం వల్ల ఎదిగే పిల్లలకు ఇవి మంచి పోషకాహారంగా ఉపయోగపడతాయి.

### లోకోక్తులు

※ ఆలోచన అవసరం లేకుండా వాస్తవాలు గ్రహించగలం. కాని వాస్తవాలు లేకుండా ఆలోచనలు రావు. - జాన్‌డెవె.

※ ప్రేమ, ధ్యానం, క్షమ ఇవి ఎంతో శక్తివంతమైనవి. ఇవి ఎప్పుడూ మనలో ఉండాలి. - హెచ్. జాక్సన్ బ్రౌన్

### *పెరుగుతో లభాలెన్నో....!*

※ పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలు తాగడం ఇష్టం లేని వారికి పెరుగు మంచి ప్రత్యామ్నాయం. అందులోను ఎవరైనా ఆస్టియోపొరొసిస్‌తో బాధపడుతుంటే కచ్చితంగా పెరుగు వాడాల్సిందే. పెరుగువల్ల ఎముకలు, దంతాలు బలపడతాయి.

※ నోటి దుర్వాసనతో బాధపడేవారు... పెరుగు ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అంత మంచిది. శ్వాసను తాజాగా ఉంచుతుంది.

※ పాలతో పోలిస్తే పెరుగు మూడురెట్లు తొందరగా జీర్ణమవుతుంది. పంచదార చేరిన పెరుగు జోలికి మాత్రం పోవద్దు.

※ తేనే, పెరుగు వారానికి ఓ సారి మూఖానికి ప్యాక్ వేసుకుంటే మొటిమల సమస్య ఉండదు. అలాగే టీనేజర్లు రోజూ తాజా పెరుగు తినడం వల్ల యాక్నె సమస్యను దూరంగా ఉంచోచ్చు.

※ మీగడ పెరుగులో కొవ్వుశాతం ఎక్కువగా ఉంటుందని భయపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఓ యాపిల్ ముక్కలో మూడోవంతు భాగంలో ఉండే కొవ్వుకంటే కూడా ఇందులో తక్కువే ఉంటుంది.

*పెరుగుతో పాదాలను కూడా శుభ్రపరచవచ్చుట! (పాదాలను పదిలంగా ఉంచే ప్రత్యేక తైలాన్ని తయారు చేయు విధానం)*

※ ఫ్యూమిస్‌స్టోన్‌తో మృతకణాలను సున్నితంగా తొలగించండి. రెండు టేబుల్ స్పూన్ల సముద్ర ఉప్పును తీసుకోండి. దీనికి కొద్దిగా ఆలివ్‌నూనె, ఆవనూనెను కలపండి. గోరువెచ్చని నీటిలో ఈ తైలాన్ని కాస్త కలిపి అందులో పాదాలను ఉంచండి. నీరు చల్లబడేవరకు అలాగే ఉంచి తర్వాత కడిగేయండి. పెరుగుకు గాయాలను మాన్పించే శక్తి కూడా ఉంది. రెండు స్పూన్ల పెరుగును కొద్దిగా వెనిగర్‌కి కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు పట్టించండి. ఆరిన తర్వాత కడిగేయండి. ఒక వారం పాటు ఇలా చేసి చూడండి. కోమలమైన మెత్తని పాదాలు మీ సొంతం అవుతాయి.

**సేకరణ : *ధనరాజు వై.***

ఆశ్చర్యకర సంగతులు! నేడే మీ కాపీని రిజర్వ్ చేసుకోండి ఆధ్యాత్మిక మేలుకై!!

# క్రైస్తవనాడు ప్రత్యేక సంచిక

ఆగష్టులో.....

**తండ్రియైన దేవుని ప్రేమతో, కుమారుడును మన ప్రభువైన యేసుక్రీస్తు కృపలో, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో మరియు మీ అందరి సహకారంతో క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక 4 సంవత్సరంలోకి ప్రవేశిస్తుంది. అందుకు దేవునికి స్తోత్రం. 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో మీ రచనలు, పరిచర్యల వివరాలు, సాక్ష్యాలు, భవిష్యత్ కార్యక్రమాలు, ఇంకా అనేకరకాల ప్రకటనలు ప్రచురించుకొను అవకాశం మీకుంది. తద్వారా మనం ఒకరికొకరం క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ ప్రభువును మరింత మహిమ పర్చగలం. 4వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా రాబోయే ప్రత్యేక సంచికలో అనేక ఆశ్చర్యకర సంగతులను చూడగలరు. వాక్యాసక్తి గలవారిని బలపర్చే అంశాలుంటాయి. మీ పుస్తకభాండాగారంలో ఈ సంచిక ఓ ప్రత్యేకతను చాటుకొంటుందనుట నేను మీకిస్తున్న భరోసా! మీ వివరాలు ఇప్పుడే పంపండి. పత్రికలో తగు స్థలాన్ని కేటాయించుకోండి. లేదా మాకు ఫోన్ చేసి మీ వివరాలు చెప్పండి చాలు. ఇక మీదే ఆలస్యం. ఇప్పటివరకు సహకరించి, సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న అందరికి కృతజ్ఞతలు.**

**3-178, 5వ లైను, ఆదర్శనగర్, విశాఖ-40**
**ఫోన్ : 9346960601, 9490266640**

*<u>గమనిక:</u> ప్రత్యేక సంచికను చూసి పాలిభాగస్తులు కాని వారు మేమే పత్రికలో పాలివారమవలేకపోయామే అని కించిత్ బాధపడుట ఖాయం. అలా బాధపడే అవసరం మీకు రాకుండేట్లు మీ వివరాలు పంపి మీరూ పాలివారవ్వాలని మా కోరిక. అది మాకెంతో సంతోషాన్నిస్తుంది.*

'మాకొరకు ప్రార్థించుడి'
క్రీస్తునందు మీ సహోదరుడు వై.కనకరాజు

RNI APTEL/2006/17980



ప్రతి నెల రెండవ మంగళవారం

# సంపూర్ణ రాత్రి ప్రార్థన

గెట్ టుగెదర్









పాస్టర్ ఎం. మోహనరావు(క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత) ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ మంగళవారం నాడు సంపూర్ణ రాత్రి ప్రార్థన జరపాలని నిశ్చయించారు. అందుకోసం రెవ. డా. ఎం.ఎ.పాల్ అధ్యక్షతన గాజువాక గుడ్ షపర్డ్ చర్చిలో గెట్ టుగెదర్ జరిగింది. అందుకు సంబంధించిన దృశ్యమాలికలే ఇవి. ఇందులో రెవ. నక్కా కృపారావు, రెవ. విన్సెంట్ జకర్యా, సీనియర్ పాస్టర్ రెవ. జార్జ్‌రాజు, పాస్టర్ ఎ.రవిబాబు, సంఘ కాపరి అంతోనియా తదితరులు పాల్గొన్నారు. ఈ పరిచర్య నిమిత్తమై అందరూ ప్రార్థించాలని నిర్వాహకులు కోరారు.

-క్రైస్తవనాడు ప్రత్యేక ప్రతినిధి


# NURSING ADMISSIONS 2009-10

The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

## St. Luke's School of Nursing-Estd. 1988

(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)

Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A pass in (10+2/ P.D.C.,/ V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)





## St. Luke's College of Nursing (female)

(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

## Smt. Vijaya Luke College of Nursing male & female

(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2 (with Physics, Chemistry and Biology as optional subjects)with 45% in(PCBE)
Age : 17-35 years

20 Years of Nursing Excellence 1988 2009
Lukes
GOD'S OWN PEOPLE

## St. Luke's MPHW (F) Training Centre

(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)

Course offered: MPHW (F)
Duration :18 mONTHS
Eligibility :A pass in 10th Class
Age : 17-35 years (candidate should be medically fit)

St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-3062414, Fax: 0891-6616414,
Cell: 99483 41497, 99483 41496.
Web: stlukes.ac.in

The Correspondent
Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20